


దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 179 శుక్రవారం 04-07-2025 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..

## బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి అభినందనలు

మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



**హైదరాబాద్ జులై 3 :** ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ బల్కంపేట ఎల్లమ్మ ఆలయం వద్ద అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. గతంలో కంటే ఈ సంవత్సరం భక్తుల సంఖ్య తగ్గింది. ప్రసార మాధ్యమాల ద్వారా అమ్మవారి కళ్యాణాన్ని లక్షలాది మంది భక్తులు వీక్షించారు. రాత్రి విద్యుత్ సరఫరా నిలిచిపోయి భక్తులు ఇబ్బందులు పడ్డారు. అన్ని శాఖల అధికారులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా కు అభినందనలు తెలిపారు.

# లోకల్ బాడీ ఎన్నికలకు రెడీ

- సెప్టెంబర్ 30 ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు తీర్పు

## త్వరలోనే మోగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నగరా



**హైదరాబాద్, జూలై 3,**

**తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలో త్వరలోనే ఎన్నికల నగరా మోగనుందని చెప్పారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. కాగా, స్థానిక సంస్థల ఎన్నికలు ఈ ఏడాది సెప్టెంబర్ 30లోపు పూర్తి చేయాలని హైకోర్టు ఇటీవల ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సీఎం ప్రకటన ప్రాధాన్యత సంతరించుకుంది.**

తెలంగాణలో పల్లెల్లో త్వరలోనే ఎన్నికల జాతర మ్మొదలు కానుంది. సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ వంటి స్థానిక సంస్థల ఎన్నికలపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి తదితరులు సీఎంను కలవగా.. వారితో స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించారు. త్వరలోనే రాష్ట్రంలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. గచ్చిబౌలి, బాగ్ లింగంపల్లిలోని తమ ట్రస్ట్ భవనాలకు పన్ను మినహాయింపు ఇవ్వాలని సీపీఎం నేతలు కోరగా.. ఈ విషయాన్ని పరిశీలిస్తానని సీఎం హామీ ఇచ్చారు. సేవాభావంతో పనిచేస్తున్నందున పన్ను మినహాయింపు ఇవ్వాలని సీపీఎం నేతలు కోరారు.కాగా, తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై హైకోర్టు ఇటీవల కీలక తీర్పు వెలువరించింది. సెప్టెంబర్ 30, 2025లోపు సర్పంచ్ ఎన్నికలు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. తెలంగాణలో పంచాయతీ ఎన్నికలను సకాలంలో నిర్వహించడం లేదంటూ దాఖలైన పలు పిటిషన్లపై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ మేరకు తీర్పును వెలువరించింది. ప్రభుత్వం 30 రోజులు, ఎన్నికల సంఘం 60 రోజులు సమయం కోరినప్పటికీ న్యాయస్థానం 90 రోజుల్లో ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించింది. తెలంగాణలో సర్పంచుల పదవీకాలం 2024 ఫిబ్రవరి 1న ముగియగా, మున్సిపల్ పాలకవర్గాల పదవీకాలం ఈ ఏడాది జనవరి 26న పూర్తయ్యింది.అయితే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వ హామీ, 50 శాతం రిజర్వేషన్లు మించకూడదన్న సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ప్రభుత్వం రిజర్వేషన్లపై తర్జనభర్జన పడుతోంది. చట్టప్రకారం బీసీలకు రిజర్వేషన్ ఖరారు కాకుంటే పార్టీ తరపున అయినా అమలు చేయాలని భావిస్తోంది.

మిగతా 2లో...

## బౌద్ధ సంప్రదాయం ప్రకారమే కొత్త దలైలామా ఎంపిక..

చైనా పాత్ర ఏం ఉండదన్న టిబెట్ ఆధ్యాత్మిక గురువు..



2 లో..

# చీటింగ్ సాక్షి స్టాఫ్ రిపోర్టర్

## దా ఎమ్మార్వో దా? లేక గత డీపీఆర్వో దా..

**సుమారు 4ప్లాట్స్ కొట్టేసాడు 3ప్లాట్స్ కు సంబందించిన ఆదారాల తో సహా పోలీస్ స్టేషన్ లో అందించిన బాధిత జర్నలిస్ట్**

**సీరియస్ గా ఇన్వెస్ట్ గేషన్ ప్రారంభించిన ఎమ్మార్వో**

**2023లో సర్వే నెంబర్ 255 లో 58 మంది జర్నలిస్టులకు నివేశన స్థలాలు ఇచ్చిన ఎపిసోడ్ గత రెండు సంవత్సరాల నుండి జిల్లా కోర్టు మరియు హైకోర్టు ను బాధిత జర్నలిస్ట్ ఆశ్రయించిన విషయం మానుకోట జిల్లా కేంద్రంలో దాదాపు గా అందరికి విధితమే.. బిపిఎల్ కింద జర్నలిస్టు ప్రధాన పత్రిక సాక్షి స్టాఫ్ రిపోర్టర్ ఈరగాని బిక్షం అధికారులను మోసం చేశాడా, లేక ఇతని మోసాలకు అధికారులు సహకరించారా! అనే వాస్తవం పై పోలీస్ మరియు ఎమ్మార్వో లు ఆరా తీస్తున్నారు,"**


తొలి సమయం
ePaper.tholisamayam.in
Tholisamayam.in

### సాక్షి స్టాఫ్ రిపోర్టర్‌పై పోలీసుల ఎంక్వయిరీ షురూ

### కిలాడి సాక్షి స్టాఫ్ రిపోర్టర్

### బాల కార్మికుల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**తొలి సమయం, మహబూబాబాద్ జులై 3:** బీపీ ఎల్ కింద జర్నలిస్టులకు నివేషణ స్థలాలు ఇవ్వడం కేవలం వర్కింగ్ జర్నలిస్ట్, అక్రిడేషన్ ప్రాతిపదికన అధికారుల అండర్స్టాండింగ్ తో వివాదం లేకుండా గతం లో జిల్లా కేంద్రం లో తీసుకున్నారు. కాని గడ్డి గాదం తినడానికి అలవాటు పడ్డ సాక్షి రిపోర్టర్ ఇంకో రిపోర్ట్ ర్ పేరున మంజూరి అయిన నీవేషణ స్థలాన్ని అతని పేరును స్కెచ్ పెన్ను తో కొట్టేసి తన పేరును ఎక్కించు కొని అతని పొట్ట మీద కొట్టి నోటికాడి బువ్వ ను లాగేసు కున్నాడనే వార్త కూడా అందరికి విదితమే..

మిగతా 5లో...

## అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరిన కేసీఆర్

**హైదరాబాద్, జులై 03:** బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అనారోగ్యంతో బాధపడుతున్నారు. దీంతో గురువారం ఆయన



సోమాజిగూడలోని యశోద ఆసుపత్రిలో చేరారు. ఈ సందర్భంగా కేసీఆర్‌కు డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. కాగా, వారం రోజులుగా జలుబు, దగ్గు, తలనొప్పితోపాటు సీజనల్ జర్వం ఆయన్ని ఇబ్బంది పెడుతున్నట్లు తెలుస్తోంది. అయితే గురువారం నాడు ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్ నుంచి హైదరాబాద్ నందినగర్‌లోని తన నివాసానికి కుటుంబసభ్యులతో కలిసి కేసీఆర్ చేరుకున్నారు. అనంతరం ఆస్పత్రిలో చేరారు. అదీకాక.. జూన్ 11వ తేదీన కాళేశ్వరం ప్రాజెక్ట్ కమిషన్ ఎదుట కేసీఆర్ విచారణకు హాజరైన సంగతి తెలిసిందే. ఆ సమయంలో సైతం ఆయన కొంత అస్వస్థతతో ఉన్నారు. ఆ సమయంలో కమిషన్ ఎదుట విచారణ నేపథ్యంలో ఒపెన్ కోర్టుకు తాను రాలేనని.. ఇన్‌సైడ్ విచారణకు హాజరవుతానంటూ కమిషన్‌కు ఆయన స్పష్టం చేశారు. అందుకు కమిషన్ సానుకూలంగా స్పందించింది. దీంతో ఇన్ సైడ్ విచారణకు కేసీఆర్ హాజరైన సంగతి తెలిసిందే. ఈ విచారణ అనంతరం కేసీఆర్.. నేరుగా తన ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్‌కు వెళ్లారు. ఆ తర్వాత ఇవాళ తన ఫామ్ హౌస్ నుంచి నేరుగా నందినగర్‌లోని నివాసానికి చేరుకున్నారు. అయితే అక్కడ కేసీఆర్‌కు డాక్టర్లు పలు వైద్య పరీక్షలు నిర్వహించారు. కానీ మరిన్ని వైద్య పరీక్షలు నిర్వహించాల్సి ఉందని.. అందుకు ఆసుపత్రిలో చేరాలంటూ సూచించారు. దీంతో సోమాజిగూడ యశోద ఆసుపత్రిలో కేసీఆర్ చేరారు.

## ఏసీబీ విచారణకు ఐఏఎస్ అరవింద్ కుమార్



2 లో..

హైదరాబాద్, జులై 3: ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో ఏ2గా ఉన్న ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ ఏసీబీ ఎదుట హాజరయ్యారు. ఈ కేసుకు సంబంధించి మూడోసారి ఏసీబీ విచారణకు వచ్చారు ఐఏఎస్. ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో నిధుల బదలాయింపులో అరవింద్ కుమార్ కీలక పాత్ర పోషించారని ఏసీబీ గుర్తించింది. హెచ్ఎండీఏ డైరెక్టర్‌గా పని చేస్తూ నిధులను మళ్లించినట్టుగా ఆరోపణలు ఉన్నాయి.

## ఆకస్మిక మరణాలకు కొవిడ్ వ్యాక్సిన్లతో ఎలాంటి సంబంధం లేదు

స్పష్టం చేసిన కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ

**న్యూఢిల్లీ జూలై 3**

దేశంలో ఇటీవలే ఆకస్మిక మరణాలు ఆందోళన కలిగిస్తున్నాయి. చిన్న పిల్లల నుంచి యుక్త వయసువారు, వృద్ధులు ఇలా వయసుతో సంబంధం లేకుండా అకస్మాత్తుగా ప్రాణాలు కోల్పోతున్నారు. డ్యాన్స్ చేస్తూ, ఆటలు ఆడుతూ ఇలా అప్పటి వరకూ బాగానే ఉన్న వాళ్లు.. ఒక్కసారిగా కళ్లముందే కుప్పకూలి ప్రాణాలు వదులుతున్నారు. ఎక్కువగా గుండెపోటుతోనే మరణాలు సంభవిస్తున్నాయి. ముఖ్యంగా కొవిడ్ అనంతరం ఈ మరణాలు అధికమయ్యాయి. దీంతో కొవిడ్ వ్యాక్సిన్ల వల్లే ఈ మరణాలు సంభవిస్తున్నాయంటూ అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ అనుమానాలపై కేంద్రం తాజాగా స్పష్టతనిచ్చింది. ఆకస్మిక మరణాలకు కొవిడ్ వ్యాక్సిన్లతో ఎలాంటి సంబంధం లేదని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.ఆకస్మిక మరణాలకు కొవిడ్ టీకాలే కారణమంటూ సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో వాస్తవాలను నిగ్గు తేల్చేందుకు భారత వైద్య పరిశోధనా మండలి (ఐసీఎంఆర్), ఢిల్లీ ఎయిమ్స్ సంయుక్తంగా లోతైన అధ్యయనాన్ని చేపట్టాయి. ఈ పరిశోధనలో భాగంగా కొవిడ్ నుంచి కోలుకున్న తర్వాత మరణించిన పలు కేసులను శాస్త్రవేత్తలు క్షుణ్ణంగా విశ్లేషించారు. వారి ఆరోగ్య నేపథ్యం, వ్యాక్సినేషన్ వివరాలు, ఇతర వైద్య సంబంధిత అంశాలను పరిశీలించారు. ఈ అధ్యయనంలో ఆకస్మిక మరణాలకు ప్రధాన కారణం బాధితులకు ముందు నుంచే ఉన్న అనారోగ్య సమస్యలే అని తేలింది. దాదాపు నెలరోజులపాటూ జరిపిన ఈ అధ్యయనంలో జన్యుపరమైన లోపాలు, తీవ్రమైన అనారోగ్య సమస్యలే కారణమని నిర్ధరణ అయ్యింది. వ్యాక్సిన్ల వల్ల కలిగే దుష్ప్రభావాల కారణంగా ఈ మరణాలు సంభవిస్తున్నాయనడానికి ఎలాంటి శాస్త్రీయ ఆధారాలు లభించలేదని నివేదిక పేర్కొంది.

## బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేస్తాం



**బీహార్,జూలై 3** బీహార్ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, ఆ మార్పుకు ఆమ్ ఆద్మీ పార్టీ మంచి ఆప్షన్?గా ఉంటుందని ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. ఈ క్రమంలో వచ్చే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీపై ఆధారపడకుండా ఒంటరిగా పోటీ చేస్తామని స్పష్టం చేశారు. ఇండియా కూటమి లోక్‌సభ ఎన్నికలకే పరిమితం అని, అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ స్వతంత్రంగా పాల్గొంటుందని ఆయన వెల్లడించారు.

**కాంగ్రెస్ గురించి..**

కాంగ్రెస్ గురించి ఆయన సమాధానమిస్తూ, మాకు కాంగ్రెస్‌తో ఎలాంటి పొత్తు లేదన్నారు కేజ్రీవాల్. మాకు కాంగ్రెస్‌తో పొత్తు ఉంటే, వారు విసావదర్ (గుజరాత్ అసెంబ్లీ నియోజకవర్గం)లో ఎన్నికల్లో ఎందుకు పోటీ చేస్తారని ప్రశ్నించారు. మమ్మల్ని ఓడించడానికి బీజేపీ కాంగ్రెస్‌ను విసావదర్‌కు పంపిందని వ్యాఖ్యానించారు.

**రాజకీయాల్లో కలకలం**

కేజ్రీవాల్ చేసిన ఈ ప్రకటన బీహార్ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఇప్పటివరకు, ఆమ్ ఆద్మీ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికలు, బీహార్‌లోని కొన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో మాత్రమే తన ఉనికిని చాటుకుంది. కానీ ఈసారి అన్ని అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఒంటరిగా పోటీ చేయాలనే నిర్ణయం ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. ఈ నిర్ణయం మహా కూటమి, రెండింటికీ కొత్త సవాళ్లను తెస్తుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# సింగరేణి జిఎం నిర్లక్ష్యం తోనే నిండు ప్రాణం బలి

- ఆయనకు పదవిపై ఉన్న శ్రద్ధ - ఏరియాలోని యువత సంక్షేమంపై లేదు
- సంప్రీత్ మృతికి సింగరేణి యాజ - మాన్యమే పూర్తి బాధ్యత వహించాలి
- మురళి మాన్ పవర్ సింగరేణి (సెక్యూరిటీ) పై కఠిన చర్యలు చేపట్టాలి
- మృతుని కుటుంబానికి న్యాయం చేయాలి - సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నే రవి



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు జూలై 3**
మణుగూరు సింగరేణి జిఎం నిర్లక్ష్యంతోనే నిండు ప్రాణం బలైందని,ఆయనకు పదవిపై ఉన్న శ్రద్ధ ఏరియాలోని నిర్వాసిత,యవత సంక్షేమంపై లేదని,సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నెరవి విమర్శించారు.మురళి మాన్ పవర్ సింగరేణి (సెక్యూరిటీ) స్థానిక యువత ప్రాణాలను బలి తీసుకుంటుందని ఆగ్రహించారు.అమాయక గిరిజన బిడ్డ సంప్రిత్ కు ప్రైవేటు సెక్యూరిటీలో ఉద్యోగం ఇప్పిస్తానంటూ ఓ దళారీ లక్ష 1.50 వేలు తీసుకోని ఉద్యోగం ఇవ్వకపోగా తరసు డబ్బుల కోసం మురళి మాన్ పవర్ (సెక్యూరిటీ) ఉద్యోగుల వేధింపులు తాళ లేక మోసపోయానని తెలుసుకొని, ఉద్యోగం రాక, మనస్థాపంతో పురుగుల మందు తాగి మృతి చెందడం బాధాకరమన్నారు. గురువారం రవి సంప్రిత్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.నంతరం ఆయన మాట్లాడుతూ.. సింగరేణి అధికారులు, భూ నిర్వాసిత, యువత సంక్షేమాన్ని విస్మరించారని, ఏరియా జిఎం కు తన పదవి పై ఉన్న శ్రద్ధ నిర్వాసి త యువత, సంక్షేమం ప్రాణాలపై ఉండడం లేదన్నారు. సంప్రీత్ మృతికి సింగరేణి యాజమాన్యం, స్థానిక జిఎం బాధ్యత వహించాలని, ఆయన డిమాండ్ చేశారు. సెక్యూరిటీ ఉద్యోగాల పేరుతోయువతను మోసం చేసి, వారి ప్రాణాలతో చెలగాటమాడుతున్న మురళి మాన్ పవర్ సింగరేణి (సెక్యూరిటీ) పై చట్టరీత్యా కఠిన చర్యలు చేపట్టాలని, ఆ యాజమాన్యంపై క్రిమినల్ కేసులో నమోదు చేయాలన్నారు. మృతుని కుటుంబానికి సింగరేణి యాజమాన్యం రూ. కోటి రూపాయలు చెల్లించాలని, ఆ కుటుంబంలో ఒకరికి సింగరేణి ఉద్యోగం ఇచ్చి కుటుంబానికి న్యాయం చేయాలని ఆయన సింగరేణి సీఅండ్ ఎండిబలరాం నాయక్, సింగరేణి డైరెక్టర్(పా) లకు విజ్ఞప్తి చేశారు.పూనెం సంప్రీత్ కుటుంబానికి న్యాయం చేసేందుకు కార్మిక సంఘాల నాయకులు కలిసి రావాలని కోరారు.మరో వైపు సింగరేణిలో ఔట్సోర్సింగ్ కార్మికులతో వెట్టిచాకిరీ చేయించుకొని ,రాజ్యాంగంలో ఉన్న హక్కులను అమలు చేయడం లేదని,ి ంగరేణి యాజమాన్యంలో కొందరు అధికారుల తీరుతో కార్మికులు ను బజారున పడుతున్నారని, యువత ఆత్మహత్యలు చేసుకుందన్నారు. ఏరియాలో సింగరేణి అధికారుల తీరు అస్తవ్యస్తంగా మారిందని, సంప్రీత్ మృతి పై సింగరేణి యాజమాన్యం పూర్తిస్థాయిలో విచారణ జరిపించి, మృతుని కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. లేనిచో యువతతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, సింగరేణి యాజమాన్యాన్ని రవి హెచ్చరించారు.

## 9న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

### ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు - కంచర్ల జమలయ్య



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జులై 3**
కొత్తగూడెం కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను తుంగలో తొక్కి ప్రధాని మోదీ కార్పొరేట్ కంపెనీల వత్తాసు పలుకుతున్నారని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల జమాలయ్య అన్నారు 44 కార్మిక చట్టాలలో 29 కార్మిక చట్టాలను రద్దు చేసిందని మండిపడ్డారు. కార్మికుల హక్కులను కేంద్రం హరిస్తోందని దీనిని నిరసిస్తూ ఈ నెల 9న చేపట్టనున్న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ గురువారం ముందస్తుగా మున్సిపల్ కార్పొరేషన్ మేనేజర్ రవిప్రసాద్కు సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం ప్రజా, రైతు వ్యతిరేక విధానాలతో 147 కోట్ల మందికి నష్టం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారుఈ నెల 9న జరుగు ఒక్కరోజు సమ్మె శాంతియుతంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు అవకాశం లేకుండా సమ్మెలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ కాంట్రాక్టు ఉద్యోగులు, కార్మికులు కూడా పాల్గొనేందుకు అధికారులు సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గెద్దాడి నగేష్, మున్సిపల్ కాంట్రాక్టు ఉద్యోగులు మేకల సంపత్, ఇమ్రాన్, శ్రీనాథ్, సంతోష్, గాయత్రి, స్వప్న, మంజుల, ధరణి తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ

## ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వో కి వినతి పత్రం

### దమ్మపేట మండల పరిధిలో అన్యకాంతమైన ప్రభుత్వ భూములను సర్వే చేసి భూమి లేని నీరు పేదలకు పంచాలని



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట జూలై 3**
దమ్మపేట ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ దమ్మపేట మండల అధ్యక్షులు సున్నం శ్రీను ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కి మెమొరండం ఇవ్వడం జరిగింది,వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా సుమారు 15000 ఎకరాల ప్రభుత్వ భూమి అన్యకాంతం అయి ఉన్నదని, ప్రభుత్వ భూములపై భూ బకాసురులు పాగావేసి ఉన్నారని, ఏజెన్సీ ప్రాంతం 5%ష్ట్ర% షెడ్యూల్ ఏరియా,1/70 యాక్ట్ అమలులో ఉన్న ఏరియాలో... భూ అక్రమాలకు పాల్పడుతూ ప్రభుత్వ భూములను కబ్జా చేసిన కబ్జా రాయుళ్లు పై చర్యలు తీసుకోవాలి, కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను గుర్తించి భూమి లేని నీరు నిరుపేదలకు ఇవ్వాలని, దమ్మపేట మండలం ముష్టిబండ-వడ్లగూడెం గ్రామ పరిధిలో ఉన్న సర్వే నంబర్ 114 భూమిలో సుమారు 2000 ఎకరాలు పైన కబ్జా గురై ఉన్నది,గుట్టలను, కొండలను పిప్పి చేస్తూ వ్యవసాయ భూములుగా మారుస్తున్నారు,అధికారులలో ఎలాంటి స్పందన లేదు,ప్రభుత్వ అధికారులకు ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చినా కూడా స్పందన లేదు, రెవిన్యూ అధికారులఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు మండల ప్రజలు పాల్గొన్నారు

## భవిత కేంద్రాల ద్వారా

## దివ్యాంగులకు మనోవికాసం

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జూలై 3**
భవిత కేంద్రాల ద్వారా దివ్యాంగులకు మనోవికాసం కలుగుతుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. కొత్తగూడెం రైటర్ బస్తీలోని భవిత కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ భవిత కేంద్రంలో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, నిర్వహణ విధానాలు, విద్యార్థుల హాజరును పరిశీలించారు. అనంతరం కేంద్రంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులతో ముచ్చటించి వారికి అందుతున్న శిక్షణ, కల్పిస్తున్న సౌకర్యాలు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని తెలుసుకున్నాను. దివ్యాంగ విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన భవిత సెంటర్లలో అన్ని సౌకర్యాలు, వసతులు కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తుగా భవిత కేంద్రాలు ఉపయోగపడుతు న్నాయని,ప్రత్యేక అవసరాలు గల పిల్లల బోధన కోసం అవసరమైన అన్ని పరికరాలు, స్టడీ మెటీరియల్ తెప్పించాలని ఆదేశించారు. రెయిలింగ్, ర్యాంపు రాంప్ వంటివి పటిష్టంగా ఏర్పాటు చేయాలన్నారు.ఫిజియోథెరపిస్టు కచ్చితంగా కేంద్రానికి వచ్చేలా చూడాలని అన్నారు. భవిత కేంద్రంలో విద్యార్థుల నైపుణ్యాలను తీర్చిదిద్ది ప్రత్యేక పాఠశాల నుండి సాధారణ పాఠశాల కు పంపడానికి చేస్తున్న కృషికి సిబ్బందిని అభినందించారు. ప్రత్యేక అవసరాల పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడానికి కావాల్సిన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఎంఈఓ డాక్టర్ ప్రభుదయాల్ మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆహార భద్రత పథకంలో భాగంగా

## కందుల మినీ కిట్స్ పంపిణీ

### మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో



**తొలి సమయం దంతాలపల్లి జూలై 3**
దంతాలపల్లి మండల కేంద్రంలో గల రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జాతీయ ఆహార భద్రత పథకంలో భాగంగా కందుల మినీ కిట్స్ పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గూగుల్ బట్టు నాయక్, పిఎసిఎస్ చైర్మన్ సంపేట రాము మినీ కిట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి, విస్తరణ అధికారులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మండల యూత్ అధ్యక్షుడు సంపేట సురేష్ నవీన్ రెడ్డి మధుకర్ రెడ్డి వెంకటేశ్వర్లు మహేందర్ రెడ్డి బుచ్చయ్య వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అశ్వరావుపేట అందంగా ఉండాలి

### ఎమ్మెల్యే జారే,అధికారులతో కలిసి మంత్రి తుమ్మల సమీక్ష.



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట జూలై 3**
అశ్వారావుపేట నియోజవర్గం అందం,గా ఉండాలని,సమస్యలు ఉంటే ఎమ్మెల్యే ఆదినారాయణ దృష్టికి తీసుకెళ్ళాలని రాష్ట్ర వ్యవసాయ, సహకాం ,మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. గురువారం గండుగులపల్లి లోని తన స్వగృహంలో అధికారులు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తో కలిసి సమీక్ష నిర్వహించారు.సమీక్ష లో రోడ్లు, సెంట్రల్ లైటింగ్, చెరువులు,ఆంధ్రప్రదేశ్ సరిహద్దుగా ఉన్న అశ్వారావుపేట ను తెలంగాణ గుమ్మంగా తీర్చి దిద్దాలని తుమ్మల కోరారు. అశ్వారావుపేట,దమ్మపేట తహసీల్దార్లు,విద్యుత్, ఇరిగేషన్,ఆర్ అండ్ బి,అటవీ, పంచాయతీ రాజ్,పోలీస్ శాఖ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఆయిల్ ఫెడ్ రాష్ట్ర అధ్యక్షులుఆలపాటి ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు కొయ్యల అచ్యుత రావు,కాసాని నాగ ప్రసాద్,కె వి సత్యనారాయణ, మన్యం అప్పారావు,ఎర్ర వసంతరావు,మాజీ జడ్పీటీసీ పైడి వెంకటేశ్వర రావు ఉన్నారు.

## దంతాలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ

## ముఖ్య కార్యకర్తల సమావేశం

### మండల పార్టీ అధ్యక్షుడు బట్టు నాయక్



**తొలి సమయం దంతాలపల్లి జూలై 3**
దంతాలపల్లి మండల కేంద్రంలో బాలాజీ ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం మండల పార్టీ అధ్యక్షుడు బట్టు నాయక్ ఏర్పాటు చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలై 4న ఎల్బీ స్టేడియంలో జరిగే బహిరంగ సభకు మన మండలం నుండి 15000 మంది గ్రామస్థాయి నేతలు తరలిరావాలని బహిరంగ సభను దిగ్విజయం చేయాలని తెలిపాడు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శాఖంబరి ఉత్సవాల సందర్భంగా భద్రకాళీ మాత దేవాలయానికి దర్శనానికి విచ్చేయుచున్న భక్తులకు సౌకర్యాల కోసం కమిటీ సమావేశం

### అన్ని డిపార్ట్మెంట్ వారితో ఆలయ కమిటీ సమావేశం



**తొలి సమయం వరంగల్ జూలై 3**
ఈరోజు భద్రకాళీ మాత ఆలయంలో ఎండోమెంట్ డిపార్ట్మెంట్ నూతన వర్గా కార్య వర్గ సమావేశం మరియు ట్రాఫిక్ పోలీసులు లా అండ్ ఆర్డర్ పోలీసులు, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్, ఎలక్ట్రిసిటీ,కూడా,రెవెన్యూ డిపార్ట్మెంట్ సమన్వయ కమిటీ సమావేశం ఏర్పాటు చేసి శాఖంబరి ఉత్సవాల సందర్భంగా భద్రకాళీ మాత దేవాలయానికి అమ్మవారి దర్శనానికి విచ్చేయుచున్న భక్తులకు సకల సౌకర్యార్థం ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా క్యూలైన్లు ఇబ్బందులు కలగకుండా తోపులాట జరగకుండా ఉండడం కొరకు ఒక ప్రణాళికను సిద్ధం చేసి వాటిని అమలు చేయడానికి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో సీసీ కెమెరాలు ఏర్పాటు ట్రాఫిక్ లో ఇన్కమింగ్ అవుట్ గోయింగ్ వన్ వేలు బారికెట్లు క్యూ లైన్ బారికెట్లు ఏర్పాట్లు చేయడానికి ప్రణాళిక రూపొందించి అమలుపరచడానికి సమావేశం ఏర్పాటు చేయడమైనది.

**మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి, మంత్రి కొండా సురేఖతో**

# కాంగ్రెస్ ఇంఛార్జీ మీనాక్షి నటరాజన్ భేటీ

**రాహుల్ జీని ప్రధాని చేయడమే నా లక్ష్యం - రేవంతన్నను ఇంకో పదేండ్లు సీఎం చూడాలని అనుకుంటున్న**



తొలి సమయం వరంగల్ జూలై 3

నేను బీసీని బీసీల కోసం కడదాకా కొట్లాడుతా బీసీ బిడ్డ పీసీసీ చీఫ్ మహేషన్నకు అండగా నిలుస్తాహైదరాబాద్ భారత్ జోడో యాత్రతో దేశంలోని ప్రతి పేదవాడి సమస్యలు తెలుసుకుంటూ, ముందుకు కదులుతున్న రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమని తన లక్ష్యమని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి పేర్కొన్నారు.తాను బీసీనని బీసీల కోసం కడదాకా కొట్లాడుతా అంటూ ఆయన ప్రకటించారు. తన సతీమణి, రాష్ట్ర మంత్రి కొండా సురేఖతో గురువారం హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో, కాంగ్రెస్ ఇంఛార్జీ మీనాక్షి నటరాజన్ భేటీ అయ్యారు.ఈ సందర్భంగా వరంగల్ జిల్లాలో జరుగుతున్న తాజా రాజకీయ పరిణామాలపై ఆమెకు కొండా దంపతులు సుదీర్ఘంగా వివరించారు.వారు చెప్పిన అంశాలు మీనాక్షి నటరాజన్ సావధానంగా విన్నట్టు తెలిపారు.తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆమె దృష్టికి తీసుకెళ్ళగా అన్ని అంశాలు పరిష్కరిస్తానని సానుకూలంగా మీనాక్షి చెప్పినట్టు వివరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తాను అణగారిన వర్గాల కోసం పని చేస్తానని ఆ వర్గంలో తాను బలమైన నేతను అయిందున అందరూ తన దగ్గరికి వస్తారని చెప్పారు.పేదల సమస్యలు తీర్చుతున్నాను.కాబట్టే జనం తన దగ్గరికి వస్తారని చెప్పుకొచ్చారు. తనకి ప్రజాబలం ఉందని, పనిచేసే వారిపైనే రాళ్ళు వేస్తారని అన్నారు.నడిచే ఎద్దునే పొడుస్తారని కొండా మురళి వ్యాఖ్యానించారు.పార్టీ ఎవరికి టికెట్లు ఇచ్చినా,గెలిపించే బాధ్యత తాను తీసుకుంటానని మీనాక్షితో చెప్పానన్నారు. తమను పార్టీ ఉపయోగించుకోవాలని చెప్పినట్టు వెల్లడించారు.తన సేవలు పార్టీకి అవసరమని మీనాక్షి ఉద్ఘాటించినట్టు వివరించారు. కాంగ్రెస్ పార్టీని బతికించడమే తన ఉద్దేశ్యం అన్నారు .రేవంతన్నను ఇంకో పదేండ్లు ముఖ్యమంత్రిగా చూడాలని అనుకుంటున్నట్టు చెప్పారు. బీసీ బిడ్డ అయిన పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కు అండగా నిలుస్తానని వివరించారు.

# విస్తృత ప్రజా భాగస్వామ్యంతోనే సమర్థ విపత్తు నిర్వహణ

**- ఎన్డీఎంఏ జాయింట్ అడ్వైజర్ నావల్ ప్రకాష్**

**- కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలసి జిల్లా విపత్తును ఎదుర్కొనే చర్యలపై**

**- అధికారులతో సమీక్షించిన ఎన్డీఎంఏ అధికారుల బృందం**

తొలి సమయం వరంగల్ జూలై 3

విస్తృత ప్రజా భాగస్వామ్యంతోనే సమర్థ విపత్తు నిర్వహణ సాధ్యమని జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ(ఎన్డీఎంఏ) సీనియర్ అధికారుల బృందం పేర్కొంది. ఎన్డీఎంఏ జాయింట్ అడ్వైజర్ నావల్ ప్రకాష్ , అండర్ సెక్రటరీ అభిషేక్ బిశ్వాస్, సీనియర్ కన్సల్టెంట్లు వసీం ఇక్బాల్, డాక్టర్ గౌతమ్ కృష్ణా, సంద్రా, అనుపమా, గురువారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొని జిల్లా విపత్తు నిర్వహణ ప్రణాళిక నవీకరణ, డిజాస్టర్ ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్ కార్యకలాపాలు, విపత్తు ముప్పు తగ్గింపుతో పాటు భవిష్యత్తు విపత్తులను ఎదుర్కొనే వ్యవస్థ పటిష్టత తదితర అంశాలపై సమీక్షించి, సమన్వయ శాఖల అధికారులతో చర్చించారు. మాక్ డ్రిల్స్ నిర్వహణ సామర్థ్య నిర్మాణంపై అధికారులకు శిక్షణ, సమన్వయం వంటి అంశాల్లో జిల్లాలో చర్యలపై కూడా చర్చించారు. వరదల సమయంలో బాధితులకు చేయూత నివ్వడం, పునర్నిర్మాణ చర్యల్లో అధికార యంత్రాంగం చూపిన చొరవను కూడా బృందం సభ్యులు ప్రశంసించారు.ఎలాంటి విపత్తునైనా ఎదుర్కొనే సరైన సన్నద్ధత విషయంలో ప్రతి శాఖా తమదైన ప్రత్యేక విపత్తు నిర్వహణ ప్రణాళికలను రూపొందించడం కీలకమని చెప్పారు. చట్ట ప్రకారం కొత్తగా పట్టణ విపత్తు నిర్వహణ అథారిటీని ఏర్పాటు చేయాల్సిన అవసరముందన్నారు. ప్రకృతి వైపరీత్యాలపై రియల్టైమ్ హెచ్చరికల వ్యవస్థలో సచేత్ కీలక మైలురాయి అని, ఈ యాప్ పై అధికారులతో పాటు ప్రజలకు ముఖ్యంగా గ్రామస్తులలో అవగాహన కల్పించాలని సూచించారు. విపత్తు నిర్వహణ ప్రణాళికలో ఏఐ, డ్రోన్ టెక్నాలజీ వంటి సాంకేతికతలను పొందుపరచడంపై ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. ఆపద మిత్ర, ఇతర వలంటీర్ సేవలకు ముఖ్యంగా యువతను ప్రోత్సహించాలని ఎన్డీఎంఏ అధికారుల బృంద సభ్యులు పేర్కొన్నారు. జాతీయ, రాష్ట్ర మరియు జిల్లా స్థాయిలో విపత్తు నిర్వహణ ప్రణాళికలతో పాటు జాతీయ విపత్తు ప్రతిస్పందన నిధి మరియు జాతీయ విపత్తు తగ్గించే నిధిని కూడా అందిస్తుందని తెలిపారు.

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ**

జిల్లాలో ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు వాటిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు,జిల్లా విపత్తు నిర్వహణ ప్రణాళిక రూపొందించడం జరిగిందని,విపత్తుల సమయంలో చేపట్టే చర్యలు, సహాయక చర్యలు, పునరావాస కార్యక్రమాలపై వివరించారు. అన్ని శాఖలు సమన్వయంతో ముందు జాగ్రత్త చర్యలు తీసుకొంటున్నట్లు తెలిపారు.గత సంవత్సరం వరదల వల్ల ఆకేరు వాగు నీటి వరద వల్ల 40 మంది ప్రయాణికులతో ఉన్న బస్సు నీటిలో దిగ్బంధం కాగా స్థానికుల సహకారంతో ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా బయటికి రావడం జరిగిందన్నారు. గోదావరి కృష్ణ నదుల మధ్యలో వరంగల్ జిల్లా ఎత్తైన ప్రదేశంలో ఉన్నందున వరద ముప్పులేదని, అధిక వర్షాలు కురవడం వల్ల వరద సంభవించే అవకాశం ఉందని, అందుకు నగరంలోని ప్రధాన నాలాలను డీసిల్టేషన్ చేయడం జరిగిందన్నారు. గతంలో రాజులు నిర్మించిన గొలుసు చెట్టు చెరువులలో వర్షపు నీరు చేరుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నగరం ముంపు గురి కాకుండా స్ట్రామ్ వాటర్ డ్రైన్స్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. శిథిలావస్థలో ఉన్న నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించి వాటిని తొలగించడం జరుగుతున్నదని అన్నారు.వర్షపు నీరు చేరుకొనుటకు గాను చెరువులలో పూడికలు తీయడం జరిగిందన్నారు. ఇటీవల భూకంపం సంభవించినప్పుడు జిల్లాలో రిచేట్




స్కేల్ పై 3.5 నమోదైందని,ప్రభుత్వం ద్వారా జిల్లాలో నిర్మిస్తున్న 10 వేల ఇందిరమ్మ గృహాలకు భూకంపం వల్ల నష్టం వాటిల్లకుండా సాంకేతికత అమలుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.జిల్లా కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసి 24 గంటలు సహాయం చేయడం జరుగుతుందన్నారు. జిల్లా యంత్రాంగం ద్వారా ఆపద మిత్ర కింద 179 వాలంటీర్లను శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈసారి జిల్లాలో ముందస్తుగా జూన్ నుంచి వర్షాలు కురుస్తున్నందున అధికంగా వర్షాలు పడే అవకాశం ఉందని, విపత్తులు రాకముందే ముందస్తు చర్యలలో భాగంగా జిల్లాస్థాయిలో అన్ని మండలాలు, గ్రామస్థాయిలో కమిటీలను తహసీల్దార్ అధ్యక్షతన ఏర్పాటు చేశామని, అదనపు కలెక్టర్ను విపత్తుల జిల్లా నోడల్ అధికారిగా నియమించినట్లు తెలిపారు. వరద ముంపు ప్రాంతాల్లోని గ్రా మాలపై ప్రత్యేక దృష్టి సారించామని. శిథిలావస్థలో ఉన్న గృహాలను, పాఠశాలలను ముందస్తుగానే గుర్తించి అవసరమైతే వారిని ఇతర ప్రాంతాలకు తరలిస్తామని కలెక్టర్ అన్నారు.భారీ వర్షాలు కురిసినప్పుడు గ్రామాల్లో టామ్ టామ్ ల ద్వారా విస్తృత ప్రచారం కల్పించి ప్రజలను అప్రమత్తం చేయడం జరుగుతుందన్నారు.పీహెచ్సీలలో తగినంత ఔషధాలు అందుబాటులో ఉంచినట్లు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రోడ్ల భవనాల శాఖ ద్వారా బ్రిడ్జిలు, కల్వర్ట్ లు ఇరువైపులా బ్యారికేడ్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.జిడబ్ల్యుఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ బల్దియా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ద్వారా నగరంలో విపత్తును తక్షణమే ఎదుర్కొనేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. 27 మంది, సిబ్బంది వాహనాలు బోట్లు రోప్స్ తదితర అన్ని ఎక్విప్మెంట్తో సిద్ధంగా ఉన్నామన్నారు. గ్రేటర్ వరంగల్లో 170 చెరువులు ఉన్నాయని, 5 ప్రధాన నాలాలను డిసిల్టేషన్ చేయడం జరిగిందని, ప్రభుత్వ నిధులచే నాలాలను అభివృద్ధి, బలోపేతం చేయడం వల్ల నగరంలో ముంపు తగ్గిందన్నారు. తక్షణ సహాయార్థం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ల ఆధ్వర్యంలో రెస్పాన్స్ టీమ్లను చేయడం జరిగిందన్నారు. నగరంలో శిథిలావస్థలో ఉన్న గృహాలను గుర్తించి, నోటీసులు అందించి, గృహాలను తొలగించడం జరుగుతుందన్నారు. 2023లో వరదలు సంభవించినప్పుడు 2200 మందిని పునరావాస కేంద్రాలకు తరలించి వారికి ఉచితంగా భోజనం, దుప్పట్లు ఇతర సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. అగ్నిమాపక ,పంచాయతీ,వైద్య ఆరోగ్య,పశుసంవర్ధక శాఖ, పోలీస్, వ్యవసాయ శాఖల ద్వారా వరదలు సంభవించినప్పుడు చేపట్టే చర్యలపై ఆయా శాఖల అధికారులు వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి,డి ఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోగనిర్ధారణ పరీక్షల లక్ష్యాలను అధిగమించాలి

తొలి సమయం వరంగల్ జూలై 3



భారత ప్రభుత్వ ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, అదనపు కార్యదర్శి - అరుంధతి పట్నాయక్ %వీణ (చీఎవీ%) ఢిల్లీ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా %ఐదీ% ముక్త్ భారత్ అభియాన్ 100 రోజుల ఇంటెన్సిఫైడ్ క్యాంపెయిన్ పై సమీక్షించారు.వరంగల్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,అదనపు కలెక్టర్ జి.సంధ్యరాణి గార్లతో పాటు జిల్లా వైద్యశాఖ అధికారులతో కలిసి పాల్గొన్నారు.జిల్లాలో 8 రకాల వ్యాధి కారకాల బారిన పడే వ్యాధిగ్రస్తుల సంఖ్య 2,04,979 మంది ఉన్నారని వారికి 3,794 మందికి జూన్ 3 నుండి రెండో విడత టిబి,మరియు 8 రకాల వ్యాధి గ్రాస్తులకి స్క్రీనింగ్ పరీక్షలు చేయడం జరిగిందని పేర్కొన్నారు.వరంగల్ జిల్లా హెల్త్ హబ్ గా పేరుగాంచిన జిల్లాలో టి బి, తదితర 8 రకాల వ్యాధులను నిర్మూలించుటకు జిల్లా వైద్యశాఖ కృషి చేస్తుందని, టీబీ రహిత జిల్లాగా మార్చుటకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సాంబశివరావు సంబంధిత వైద్య అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## బిసి కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య



తొలి సమయం వరంగల్ జూలై 3

సంకల్పం గట్టిగా ఉంటే ఎంతటి పని అయినా సాధించవచ్చని.. అందుకు ఈ కమ్యూనిటీ హాల్ ఒక నిదర్శనమని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. బీమారం 55వ డివిజన్ లో ఎంపీ నిధుల నుండి 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న బిసి కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణ పనుకులకు వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ జర్నలిస్ట్ నాయకపు సుభాష్ జ్ఞాపకార్థంగా ఈ రోజు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేసుకుని త్వరలో ప్రారంభించుకో బోతున్నామని తెలిపారు. ఈ కమ్యూనిటీ హాల్ కోసం సుభాష్ ఎంతగానో కృషి చేశాడని వారి సంకల్పం వల్లే ఈ రోజు సాధ్యం అయ్యిందన్నారు.సుభాష్ ఇప్పుడు మన మధ్యలో లేక పోవడం బాధాకరమని అన్నారు. మరో రెండు నెలల్లో కమ్యూనిటీ హాల్ నిర్మాణం పూర్తి చేయాలన్నారు.సుభాష్ కుటుంబ సభ్యులు వారి వ్యక్తిగతంగా సహాయం కొరకుండా అందరికి ఉపయోగపడేలాగా వారి జ్ఞాపకార్థంగా కమ్యూనిటీ హాల్ ఉండాలని కోరుకోవడం గొప్ప విషయం అన్నారు. ఈ సందర్భంగా సుభాష్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఆత్మస్థైర్యాన్ని కల్పించాలని భగవంతున్ని ప్రార్థించారు. ఇటీవల పలువురు జర్నలిస్ట్ ల ఆకాల మరణలు తనను ఎంతో బాధించాయని ఎంపీ అన్నారు. రాత్రి, పగలు అని తేడా లేకుండా పని చేస్తున్న జర్నలిస్టు సోదరులు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ జక్కుల రజిత - వెంకటేశ్వర్లు ఇతర ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ తూర్పు నియోజకవర్గం 40వ డివిజన్ మాజీ ఎమ్మెల్యే నసపునేని నరేందర్ కు ఆహ్వానం,



తొలి సమయం వరంగల్ జూలై 3

ఈనెల 6వ తేదీ (ఆదివారం) సాయంత్రం 4 గంటలకు, 40 డివిజన్ కు చెందిన కురుమ కులస్తుల ఆరాధ్య దైవం అయిన బీరన్న స్వామి బోనాల పండుగ ఘనంగా నిర్వహించనున్నారు. ఈ ఉత్సవం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు, బోనాల ఊరేగింపు,సాంస్కృతిక కార్యక్రమాలు,నిర్వహించబోతున్నారు.ఈ వేడుకకు వరంగల్ తూర్పు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నన్నరేందర్ ముఖ్య అతిథిగా ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 40 డివిజన్ కార్పొరేటర్ మరియు దేవాలయ చైర్మన్ మారుపల్లి రవి మరియు ధర్మకర్తలు మిరియాల కుమారస్వామి మండల ప్రమీల గౌడ కోటేశ్వర్ మారుపల్లి గౌతం మరియు కురుమ సంఘం కులస్తులు,,సమక్షంలో ఈ ఆహ్వానం గౌరవంగా అందించబడింది

## చలో హైదరాబాద్ సభను విజయవంతం చేయాలి

**వ్గాజు ఖ్షాఖు కాౄ్యకూఖిలతో ఏఝూత్న రీత్దో 'ణఝూ్కం ఏౄ్వాటు శ్కఖీపరిణాఝుం**



తొలి సమయం వరంగల్ జూలై 3

హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం కాంగ్రెస్ భవన్లో ఒక ప్రత్యేక సమావేశం నిర్వహిం చబడింది. ఈ సమావేశంలో డీసీసీ అధ్యక్షులు మరియు పశ్చిమ వరంగల్ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు రేపు (4-7-2025) హైదరాబాద్ ఎల్బీ స్టేడియం వేదికగా జరగనున్న సంవిధాన్ పరిరక్షణ శంఖారావం సభ విజయవంతంగా నిర్వహించేందుకు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేశారు.కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున్ ఖర్గే గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ కార్యకర్తలతో సమావేశమవనున్నారు.ఈ వినూత్న కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, కార్యకర్తలకు నూతన స్ఫూర్తిని అందించడానికీ దోహదపడనుందని నేతలు అభిప్రాయపడ్డారు.సభ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించి బస్సులు, వాహనాల ఏర్పాట్లతో పాటు కార్యకర్తల భద్రత, నిబంధనలు, సమయ పాలన తదితర అంశాలపై చర్చించి తగిన విధంగా కార్యాచరణను రూపొందించినట్లు తెలిపారు.కాంగ్రెస్ శ్రేణులు ఈ సభను ఒక చారిత్రక విజయంగా మార్చే దిశగా కృషి చేయాలని కోరుతూ డీసీసీ నాయకత్వం పిలుపునిచ్చింది. అసెంబ్లీ నియోజవర్గాలకు ఇంచార్జ్ లుగా నియమితులైన టీపీసీసీ ఉపాధ్యక్షుడు చిట్ల సత్యనారాయణ,టీపీసీసీ ప్రధాన కార్యదర్శిలు దుద్దిళ్ల శ్రీను బాబు,శ్రీ పల్లె శ్రీనివాస్ గౌడ్, మోత్కూరి ధర్మారావుతో కలిసి చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరించారు.

## ఖర్గే సభ విజయవంతానికి చర్యలు వేగవంతం పాలకుర్తిలో కాంగ్రెస్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి నేతృత్వంలో నాయకులకు దిశానిర్దేశం



**తొలి సమయం తొర్రూరు జూన్ 3**

పాలకుర్తి మండల కేంద్రంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఒక కీలక సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో నియోజకవర్గానికి చెందిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, గ్రామ స్థాయి నాయకులు పాల్గొన్నారు. రేపు (జూలై 4) హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో జరగబోయే జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే బహిరంగ సభను విజయవంతం చేయడానికి అవసరమైన చర్యలపై ఈ సమావేశంలో చర్చ జరిగింది..ఈ సమావేశంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ దుద్దిల్ల శ్రీను బాబు పల్లె శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై, కార్యకర్తల ఉత్సాహాన్ని మరింత పెంచేలా ప్రేరణ ఇచ్చారు..ఈ సందర్భంగాఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ..జాతీయ నాయకుడు ఖర్గే గారి సభ మన రాష్ట్రానికి, పార్టీ భవిష్యత్తుకు ఎంతో కీలకమైంది. ఇది కేవలం ఒక సభ మాత్రమే కాదు, ఇది ప్రజలతో మమేకమయ్యే మహా సమ్మేళనం. ప్రతి గ్రామం నుండి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హైదరాబాద్‌కు చేరుకొని సభ విజయవంతం చేయాలి..వారు సూచించిన ముఖ్య విషయాలు: ప్రతి గ్రామం నుంచి నాయకులు తప్పక పాల్గొనాలి. బస్సుల ద్వారా కార్యకర్తల రవాణా ఏర్పాట్లపై సమీక్ష. శాఖాగత సమన్వయం కోసం బాధ్యతల విభజన. మండల స్థాయిలో సమన్వయ కమిటీలు ఏర్పరచాలి. నాయకులు, యువజన కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు విస్తృతంగా పాల్గొనాలని పిలుపు..దుద్దిల్ల శ్రీను బాబు మాట్లాడుతూ..తెలంగాణలో కాంగ్రెస్ బలోపేతానికి ఇది ఒక ట్రైలర్ లాంటి సభ. ఖర్గే నాయకత్వం, రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు రాష్ట్రంలో గడ్డకట్టిన రాజకీయ వాతావరణాన్ని కాంగ్రెస్ మళ్లీ కదిలించనుంది. అందుకు ప్రతి కార్యకర్త తనవంతు కృషి చేయాలి..పల్లె శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఇది మనకు పార్టీ పునర్నిర్మాణానికి ఆరంభం. ఖర్గే గ నాయకత్వాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే వేదిక. పాలకుర్తి నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొనాలి..ఈ సందర్భంగా కార్యకర్తలలో ఉత్సాహం కనిపించింది. నాయకులు తాము తీసుకునే బాధ్యతల పట్ల స్పష్టతతో ఉన్నారు. కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు తుది దశలో ఉన్నాయి.ఒకటిగా, సమష్టిగా ముందుకు సాగి ఖర్గే గారి సభను ఘనవిజయంగా మలచాలని, తెలంగాణలో కాంగ్రెస్ పునరుత్థానానికి అడ్డుగోడలు పగలగొట్టే శక్తిని చాటాలని ఈ సమావేశం స్పష్టమైన సంకేతాలు ఇచ్చింది..

## బీసీ కోటాలో పదవి పొంది బీసీలకు ఏం చేస్తున్నావ్

**పీసీసీ అధ్యక్షుడిపై తెలంగాణ జాగృతి యూపీఎఫ్ నాయకుల ఫైర్**



జులై 03

బీసీ కోటాలో పీసీసీ అధ్యక్ష పదవి దక్కించుకున్న మహేశ్ కుమార్ గౌడ్ బీసీల కోసం చేసిందేమిటో చెప్పాలని తెలంగాణ జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ నాయకులు ప్రశ్నించారు. గురువారం తెలంగాణ జాగృతి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకటించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎందుకు ఆ హామీని నిలబెట్టుకోలేదో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బీసీల కోసం ఉద్యమించిన తర్వాతనే బీసీల గురించి ప్రభుత్వం మాట్లాడుతోందన్నారు. శాసనసభ, శాసన మండలిలో ఆమోదించిన బిల్లులకు ఎందుకు చట్టబద్ధత సాధించలేకపోయారో మహేశ్ కుమార్ గౌడ్ చెప్పాలన్నారు. బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో యూపీఎఫ్ కన్వీనర్ బొల్ల శివశంకర్, కో ఆర్డినేటర్ ఆలకుంట హరి, తెలంగాణ జాగృతి నాయకులు సంపత్ గౌడ్, కొట్టాల యాదగిరి, నరేశ్ ప్రజాపతి, కందుల మధు, కంచర్ల శివారెడ్డి, యూపీఎఫ్ నాయకులు రామ్ కోటి, రాసమల్ల బాలకృష్ణ, సల్వాచారి, మారయ్య తదితరులు పాల్గొన్నారు.

## మూడో రోజుకు చేరిన రైతుల రిలే నిరాహార దీక్ష

,కేసముద్రం,జూలై 03: ఎంజాయ్ మెంట్ సర్వే ప్రకారం పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని కోరుతూ మండలంలోని నారాయణపురం గ్రామంలో బొడ్రాయి వద్ద రైతులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష గురువారం మూడో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి ధరావత్ రవి నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన ప్రజల సమస్యలు తీరేది లేదన్నారు. 2022 నుండి టీఎం 33 మాడ్యూల్లో 145 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని వాటిని పరిష్కరిస్తే సుమారు 500 ఎకరాలకు పట్టాదారు పాస్ పుస్తకాలు వచ్చే అవకాశం ఉన్న రెవిన్యూ అధికారులు జాప్యం చేస్తున్నారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో నర్సింహా రెడ్డి, వెంకట్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, పద్మ వాళ్య, లచ్చు, చుక్కరెడ్డి, ముచ్చసంజీవ రెడ్డి ,రాజేష్, హరి,వీరన్న, అశోక్ రెడ్డి, రంగారెడ్డి,సరోజనమ్మ ,నాగమ్మ, నర్సయ్య ,ధనమ్మ, లచ్చమ్మ,సురేందర్, మల్లయ్య, వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యా హక్కు చట్టాన్ని దొంగలు తొక్కుతున్న ప్రైవేటు విద్యాసంస్థలు

**- బలహీన వర్గాల విద్యార్థులకు, 25% సీట్ల కేటాయింపు,- తాళ్ళ శివ మాదిగ,**

**- తెలంగాణ మాదిగ యువసేన జిల్లా అధ్యక్షులు**



తొలిసమయం,ఇల్లందు.జులై 03.ఇల్లందు కొత్తగూడెం జిల్లా లోని ప్రముఖ ప్రైవేటు కాలేజీలలో మరియు పాఠశాలల్లో యందు విద్యా హక్కు చట్టం ప్రకారంగా 25% సీట్లని ఎస్సీ ఎస్టీ, బిసి మైనారిటీ విద్యార్థులకు ఉచితంగా అడ్మిషన్స్ ఇవ్వాలని విద్య హక్కు చట్టం చెబుతున్న, ప్రైవేటు యాజమాన్యం వారు, విద్యా హక్కు చట్టాన్ని తుంగలో తొక్కి, తల్లిదండ్రుల శ్రమను దోచుకుంటున్నారని తెలంగాణ మాదిగ యువసేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు తాళ్ల శివ మాదిగతీవ్రంగా ఆరోపించారు, ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యం ఫీజులు పెంచుతూ, మధ్యతరగతి ప్రజల నడ్డి విరగ గొడుతున్నారు, వారి స్కూల్లో, మెటీరియల్ పేరుతో, యూనిఫార్మ్ పేరుతో, లక్షలాది రూపాయలు, విద్యార్థుల తల్లిదండ్రులను వద్ద నుండి అక్రమంగా వసూలు చేయడం దుర్మార్గమన చర్యని వారన్నారు, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా, విద్యార్థుల వద్ద నుంచి అధిక ఫీజులు వసూలు చేసే, సమయంలో విద్యార్థిని విద్యార్థులను, తీవ్ర హింసలకు గురిచేస్తూ, మానవ హక్కుల ఉల్లంఘనకు బాలల హక్కుల ఉల్లంఘనకు పాల్పడం జరుగుతుందని తెలుపుతున్నాం,ఈ దుర్మార్గపు చర్యలపై జిల్లా విద్యాశాఖ అధికారులు, మరియు జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలని అలాగే వారూ అక్రమాలకు పాల్పడుతున్న ప్రైవేటు విద్యాసంస్థలపై కఠిన చర్యలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారు తీసుకోవాలని, తెలంగాణ మాదిగ యువసేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ తరపు నుంచి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము, లేనియెడల తెలంగాణ ఎమ్మార్పీఎస్- మాదిగ యువసేన జిల్లా కమిటీ తెలంగాణ మాదిగ విద్యార్థి జిల్లా కమిటీల ఆధ్వర్యంలో, పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని పేర్కొన్నారు,

## జులై 9 సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి.

**గ్రామపంచాయతీలో వాల్ పోస్టర్ ఆవిష్కరణ**



**తొలిసమయం, ఇల్లందు.జులై,03.ఇల్లందు**

కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని,కనీస వేతనం నెలకు 26వేల రూపాయలు ఇవ్వాలని తదితర డిమాండ్స్ పరిష్కారానికి జులై 9న కార్మిక సంఘాలు తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ గురువారం ఇల్లెందు మండల పరిధిలోని కొమ్ముగూడెం, పోలారం,పోచారం, బోయతండా,మసి వాగు,ముత్తారపుకట్ట, మాణిక్యారం, గ్రామపంచాయతీలలో పోస్టర్లను ఆవిష్కరించి విస్తృతంగా ప్రచార నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టియు)మండల అధ్యక్షులు రామళ్ల మోహన్ రావు,మండల కార్యదర్శి తొగర సామెల్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులను పర్మనెంట్ చేయాలని, వేతనాలను పెంచాలని,పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని,మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.జూలై 9న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యూనియన్ మండల నాయకులు చింతల భాగ్యలక్ష్మి,అజ్మీర శ్రీను,భీముడు, సూర్ణపాక రాంబాబు,కే. మహేందర్,నాగేష్, సమ్మయ్య,రామ్మూర్తి, కృష్ణ,చిన్న,రమేష్, సతీష్,లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థులకు పుస్తకాల వితరణ

**భవిష్యత్ తరాలకు చదువు ప్రాముఖ్యం నేటి పిల్లలే రేపటి పౌరులు - ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య**

**తొలిసమయం, ఇల్లందు.జులై 03.**

ఇల్లందు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న నిరుపేద విద్యార్థుల కోసం ఆర్యవైశ్య సంఘ సభ్యులు ఆధ్వర్యంలో గురువారం పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం పట్టణంలోని మెయిన్ రోడ్ హైస్కూల్, జేబీఎస్ హైస్కూల్లలో ఎంతో ఉత్సాహంగా జరిగింది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఇల్లందు శాసనసభ్యుడు కోరం కనకయ్య విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు చదువులో రాణించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి అని ఆకాంక్షించారు. విద్యార్థుల మంచి భవిష్యత్తు కొరకు ఇటువంటి మంచి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆర్యవైశ్య మహాసభకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సుమారు 120 మంది విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వర్లు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య సంగం అధ్యక్షుడు ధారా రమేష్, జిల్లాప్రధాన కార్యదర్శి యెలుగూరి నాగేష్ కుమార్, ఇల్లందు మండల, పట్టణ, యువజన అధ్యక్షులు ప్రొద్దుటూరి



నాగేశ్వరరావు, అర్వపల్లి రాధాకృష్ణ, నరేంద్రుల అను,కండె రమేష్, గౌరిశెట్టి పురుషోత్తం, పల్లెర్ల చంద్రశేఖర్, తాటిపల్లి సుబ్బారావు, యెలుగూరి మల్లికార్జున్, మధుబాబు, సతీష్, ఆనందరావు, వాసవి క్లబ్ అధ్యక్షుడు రవికిరణ్, రాచర్ల వెంకటేశ్వర్లు, బసవయ్య, దివ్వెల నాగేశ్వరరావు, దార ధీరజ్, పాఠశాల ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్కెట్ యార్డ్ చైర్మన్ రాంబాబు, మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అభ్యాసన నైపుణ్యాలు, పర్యావరణంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**- అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రభుత్వం కల్పించిన డైట్ మెనూ ప్రకారం పిల్లలకు ఆహారం అందించాలి**

**- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**



**తొలి సమయం మహబూబాబాద్ జులై 3:**

పఠనాభి వృద్ధికి పాఠశాల లు తీసుకుంటున్న చర్యలు బాగున్నాయి అని జిల్లా కలెక్టర్ అభినందించారు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ గురువారం మండల ప్రజా పరిషత్ అప్పర్ ప్రైమర్ స్కూల్, బ్రాహ్మణపల్లి, (లక్ష్మీపురం), మండల ప్రజా పరిషత్ స్కూల్ కొమ్ముగూడెం లలోని పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు.పాఠశాల ఆవరణంలో సిద్ధం చేస్తున్న మధ్యాహ్న భోజనం, తరగతి గదులను, పరిసరాలను పరిశీలించారు,ఈ సందర్శనలో విద్యార్థుల హాజరు, అభ్యాసన సామర్థ్యాలు, తరగతి గదుల్లో బోధనా పరిస్థితులు, మధ్యాహ్న భోజన పథకం నిర్వహణపై సమగ్రంగా సమీక్షించారు.విద్యార్థుల పఠనాభివృద్ధికి పాఠశాలలు తీసుకుంటున్న చర్యలను కలెక్టర్ అభినందించారు.ప్రత్యేకంగా కొమ్ముగూడెం పాఠశాలలో పర్యావరణ పరిరక్షణకు గుర్తుగా కలెక్టర్ ఒక మొక్కను నాటినారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ విద్యాసంస్థలను తీర్చిదిద్దడం జరుగుతుందని, అనేక సౌకర్యాలు కల్పిస్తూ అత్యుత్తమ సాంకేతిక విద్య బోధనలు అందించడం కోసం విద్యాశాఖను బలోపేతం చేస్తుందని అన్నారు, "పిల్లల అభ్యాసన ప్రమాణాలు మెరుగుపడాలంటే ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సమాజం కలిసి పనిచేయాలి అని పాఠశాలలు ఉత్తమ పాఠశాలలుగా మారాలంటే ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరం" అని ప్రభుత్వ విద్యా సంస్థలలో తమ పిల్లలను చేర్పించాలని ఆయన పేర్కొన్నారు.పాఠశాలలో నిర్మాణంలో ఉన్న అభివృద్ధి పనులు ,అదనపు తరగతి గదుల నిర్మాణం వేగంగా చేపట్టాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు,పాఠశాల ఆవరణంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసి పిల్లలకు అందిస్తున్న ఆహారాన్ని పరిశీలించారు ప్రభుత్వ సూచించిన మోనో ప్రకారం రుచికరమైన నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సూచించారు,ప్రతి ఒక విద్యార్థిని విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యే విధంగా ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని,జిల్లా విద్యాశాఖ అధికారి డా. రవీందర్ రెడ్డి, మాట్లాడుతూ విద్యార్థులలో తగిన నైపుణ్యాలు, విలువ, భవిష్యత్తు లక్ష్యాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో డిఎస్ఓ అప్పారావు, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101

